# చిన్నది - హైడ్రోజన్

పల్లవి : చిన్నదానివే నువ్వు చిన్నదానివే
ఆ వర్తన పట్టికలో మొదటి దానివే ॥చిన్నదానివే॥
రంగూ లేదు నీకు రుచి కూడా లేనే లేదు
విశ్వాంతరాళంలోన అత్యధికంగా నిండుంటావూ ॥చిన్నదానివే॥

చరణం: ఆక్సిజన్ తోడుగ ఉంటే నీటిని నీటుగ సృష్టిస్తావూ
కేవెండిష్ ప్రయోగ ఫలితము నువ్వేగా
కేంద్రకాల సంలీనంతో ఉష్ణం విడుదల చేస్తుంటావూ
చుక్కల్లోన చక్కనిదానవు నువ్వేగా ॥ఆక్సిజన్॥
తేలికయినా మూలకానివి - న్యూట్రాన్లు లేని దానివి
మూడండే మూడైసోటోపులు ఉన్నవిగా
నీలం రంగులో మండేస్తావూ - మంటను టప్పని ఆర్పేస్తావూ
అత్యధిక కెలోరిఫిక్ విలువ నీదేగా
విశిష్టమయిన మూలకానివే హైడ్రోజన్ నువ్వు
అత్యుత్తమ ఇంధనానివే ॥విశిష్టమయిన॥ ॥చిన్నదానివే॥

చరణం: ద్రవరూపానికి మార్చి నిన్ను ఇంధనంగా వాడుతుంటరు
రాకెట్టుల్లో మండే ఇంధనం నువ్వేగా
తక్కువ భారం కలిగుంటావూ వ్యాపన రేటు అధికం నీకూ
భూమి మీద గాలిలో దొరకవు నువ్వేగా ॥ద్రవరూపానికి॥
నూనెల నాణ్యత పెంచుట కొరకు- హైడ్రోజనీకరణం లోనూ
విరివిగ నువ్వు తోడ్పడతావూ నిజమేగా
అమ్మోనియా తయారీలలో - ఆక్సి హైడ్రోజన్ జ్వాలలో
ఎక్కువగా ఉపయోగిస్తుంటరు నిన్నేగా
విశిష్టమయిన మూలకానివే హైడ్రోజన్ నువ్వు
అత్యుత్తమ ఇంధనానివే ॥విశిష్టమయిన॥ ॥చిన్నదానివే॥

IGNITE PHYSICS
THINK BETTER
ignitephysics.weebly.com

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

P.BHANU CHANDRA MURTHY - 8121445688
SA(PS) – K.G.MUNICIPAL GIRLS HIGH SCHOOL
PERALA - CHIRALA - PRAKASAM DISTRICT.

రచన
పవని భాను చంద్రమూర్తి
మరియు
వి.నాగమూర్తి